ప్రజా విశ్వంభర
V3 NEWS

# నల్లవాగు ప్రాజెక్ట్ కాలువలకు నీటి విడుదల



విశ్వంభర, పెద్ద శంకరంపేట:నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని నల్లవాగు నుండి నీటిని ఎడమ కుడి కాలువలకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులు అధికారికంగా విడుదల చేశారు సిర్గాపూర్ మండల పరిధిలోని ప్రాజెక్ట్ నల్లవాగులో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తి స్థాయిలో నిండి, అలుగు పారుతోంది. ప్రాజెక్ట్ అలుగు ద్వారా నీరు వృథాగా పోకుండా, ఆ నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో బుధవారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎడమ కుడి కాలువల ద్వారా దిగువ ప్రాంతాలకు సాగునీటిని అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతుల సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది. ప్రాజెక్ట్‌లో పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్నందున, రైతులకు సాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. నియోజకవర్గంలోని రైతాంగానికి ఎప్పుడు అవసరమైతే అప్పుడు కాలువల ద్వారా సాగునీటిని అందించాలని అధికారులను ఆదేశించడం జరిగింది" అని తెలిపారు. రైతులు సాగునీటిని పొదుపుగా, ప్రాజెక్ట్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకు అందేలా సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు పాటిల్,యాదవ రెడ్డిమండల నాయకులు, రమేష్ చౌహాన్,మరియు శ్యామ్ముదిరాజ్,హన్మంతు, నరేందర్,గణేష్,రవీందర్ పాటిల్,మల్లారెడ్డి తుకారాం, బండారి సాయిలు, గోవింద్ నాయక్,సర్పంచ్లు,అధికారులు, విట్టల్, వీర చారి,జైరాజ్, జమీల్,రాములు సెట్,బాబా ఖాన్,రమేష్,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# డిగ్రీలో ప్రవేశాలకు చివరి అవకాశం



విశ్వంభర, రామన్నపేట: డిగ్రీలో ప్రవేశాలకు చివరి అవకాశంగా దోస్తు స్పెషల్ డ్రైవ్ ఫేస్ షెడ్యూల్ విడుదలైందని యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం తెలియ జేశారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 6 నుంచి 11 వరకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వెబ్ ఆప్షన్ ఈనెల 6 నుంచి 12 వరకు ఆయా కళాశాలలోని ఆయా కోర్సులను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఆగస్టు 14న సీట్ల కేటాయింపు జరగగా 14 నుండి 18 వరకు ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని సూచించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన విద్యార్థులు 17, 18 తేదీల్లో ఇంటర్మీడియట్ ఒరిజినల్ టి.సి. సర్టిఫికెట్ తో పాటు ఇతర సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో కళాశాలకు విచ్చేసి అడ్మిషన్ కు సంబంధించిన కన్ఫర్మేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే కళాశాలలో కన్ఫర్మేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నవారు ఇంట్రా కాలేజ్ ఫేస్-2 ద్వారా ఆగస్టు 20,21 తేదీల్లో విద్యార్థులు తమ దోస్త్ వ్యక్తిగత లాగిన్ ద్వారా కళాశాల స్థాయిలో కోర్సు మార్పు కోసం వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని ఇందుకు సంబంధించిన సీట్ల కేటాయింపు 22న జరుగుతుందని తెలియ జేశారు. ఇది అడ్మిషన్లకు సంబంధించి చివరి అవకాశం కాబట్టి ఇప్పటి వరకు ఏ కళాశాలలో కూడా ప్రవేశం పొందని ప్రతి విద్యార్థి తప్పకుండా ఆన్లైన్ ద్వారా గాని కళాశాల కార్యాలయంలో సంప్రదించి గాని దరఖాస్తు చేసుకొని అడ్మిషన్లు పొందాలని తెలియజేశారు. సకల సదుపాయాలు, సుదీర్ఘ అనుభవము గల ప్రతిభా వంతులైన అధ్యాపకులు గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని కోరారు.

# పీజీఐలో 445 పాయింట్లు సాధించడమే లక్ష్యం



విశ్వంభర, నాగర్ కర్నూల్: కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యారంగంలో రాష్ట్రాలు, జిల్లాల పనితీరును సుమారు 70 కీలక సూచికల ఆధారంగా అంచనా వేసి ప్రకటించే పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ)లో తెలంగాణ రాష్ట్రం దేశవ్యాప్తంగా 18వ స్థానంలో నిలిచిందని, రాష్ట్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా 333 పాయింట్లతో 9వ స్థానంలో ఉందని జిల్లాను రాష్ట్రంలో తొలి స్థానంలో నిలిపేందుకు అధికారులు లక్ష్యబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో విద్యాశాఖ పనితీరు, పీజీఐలో జిల్లాకు వచ్చిన మార్కులు, వివిధ సూచికల్లో సాధించిన పురోగతి, మెరుగుపరచాల్సిన అంశాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో విద్యారంగ ప్రగతిని వివరించగా, ప్రతి సూచికను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.గత 2025--26 విద్యా సంవత్సరంలో 600 పాయింట్లకు గాను జిల్లా 333 పాయింట్లు మాత్రమే సాధించిందని పేర్కొన్న కలెక్టర్, 2026--27 విద్యా సంవత్సరంలో కనీసం 445 పాయింట్లు సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచేలా సమగ్ర కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లా కలెక్టర్‌గా విద్యారంగ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చిన ఆయన, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ నూరుద్దీన్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి మాధవరెడ్డి, వెంకటేశ్వర్ల శెట్టి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.10వేలు ఆర్థిక సాయం



విశ్వంభర,వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో మొగిలిపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్యామల నరేష్,అమ్మ అనారోగ్యంతో మరణించారు అని తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి వారి కుటుంబానీ పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్షపతి, గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్,ఉప సర్పంచ్ షేక్ సైదులు,వార్డు సభ్యులు పబ్బు వెంకటేష్,మచ్చ సునీత స్వామి,మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య మాజీ ఉప సర్పంచ్ భీమనబోయిన నరసింహ,మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి,పాల సంఘం డైరెక్టర్ సింగం మహేష్,మాజీ పాలసంగం చైర్మన్లు జక్క ఇంద్ర రెడ్డి,పబ్బు సత్తయ్య ,మద్ది పాండు రంగ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు జడిగే సత్యరాములు,ముద్దసాని శేఖర్ రెడ్డి,మరియు బిఅర్ఎస్ పార్టీ నాయకులు జక్క శ్రీనివాస్ రెడ్డి,మచ్చ నవీన్,సింగం శంకరయ్య,జడిగే గోపాల్,ఉక్కుర్తి బిక్షపతి,మొగిలిపాక దుర్గయ్య,పబ్బు మల్లయ్య, పబ్బు నరసింహ, పబ్బు బాలకృష్ణ,చలిచీమల కృష్ణ,బీమనబోయిన మచ్చేందర్,గుండెపురి ఉపేందర్,జడిగే స్వామి,రాపోతుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దంతాలపల్లి ప్రధాన రహదారికి మరమ్మతులు ప్రారంభం..

విశ్వంభర, శంకర్పల్లి: మండలంలోని దంతాలపల్లి గ్రామ ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గుంతలమయంగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి రహదారి మరమ్మతు పనులను ప్రారంభించారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, త్వరగా పనులు పూర్తి చేసి రహదారిని పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.



# నిరుపేదలకు భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి



విశ్వంభర, రామన్నపేట: తెలంగాణ ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహాయ సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, వార్డు సభ్యులు మోటే మహేష్, కందుల అండాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ అంజిరెడ్డి, అక్క యాదయ్య, పిట్ట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీకి రూ.116 కోట్ల విడుదల పట్ల హర్షం




విశ్వంభర, కమాన్‌పూర్: తెలంగాణ ప్రభుత్వం 2026--27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని జలాశయాలు, చెరువుల్లో చేప పిల్లలు, రొయ్య పిల్లల నిల్వ (స్టాకింగ్) కోసం అదనంగా రూ.116 కోట్లు విడుదల చేయడాన్ని మంథని నియోజకవర్గ మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహస్వామి ఆలయ ప్రాంగణంలో కమాన్‌పూర్ మత్స్యకార సంఘం,మంథని నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మత్స్యకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ చేప పిల్లల పంపిణీకి భారీ నిధులు విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ పథకం ద్వారా వేలాది మత్స్యకార కుటుంబాలకు స్థిరమైన ఉపాధి, ఆదాయం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కమాన్‌పూర్ మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షుడు గడప కృష్ణమూర్తి మాట్లాడుతూ, చెరువుల్లో సకాలంలో నాణ్యమైన చేప పిల్లలను వదిలితే మత్స్య ఉత్పత్తి పెరిగి మత్స్యకారుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నిధులను పారదర్శకంగా వినియోగించాలని అధికారులను కోరారు. ప్రభుత్వం చేప పిల్లల పంపిణీకి నిధులు విడుదల చేయడం ద్వారా మత్స్య సంపద పెరగడంతో పాటు మత్స్యకారుల జీవనోపాధి మరింత బలోపేతం అవుతుందని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు. విడుదలైన నిధులతో జిల్లాలోని చెరువులు, జలాశయాల్లో చేప పిల్లలను సకాలంలో వదిలి, పథకం ప్రయోజనాలు ప్రతి మత్స్యకార కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం మత్స్య రంగ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షులు అనవేని సదానందం,పిడుగు భీమలింగు, అనవేని సదయ్య, గోగుల శ్రీను, చుంచు శ్రీను, రాసకొండ మొగిలి, కారుపాకల రవితేజ, అనవేని అనిల్, చొప్పరి వీరయ్య, గోగుల లక్ష్మీరాజం, రాసకొండ పెద్ద లక్ష్మీరాజం, రాసకొండ సమ్మయ్య, అనవేని లక్ష్మీరాజం, పిల్లి రమేష్, మబ్బు నరసయ్య, మబ్బు శంకర్, పిల్లి శంకర్, గడప సారయ్య, పెద్దపల్లి కుమార్, చొప్పరి సదయ్య, కందుల నర్సింగం, పిడుగు మల్లేష్, కమాన్‌పూర్ మత్స్యకార సంఘం, మంథని నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు, మత్స్యకారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ లక్ష్యం



విశ్వంభర, పాలెం: బాలికల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హెచ్పీవీ వ్యాక్సినేషన్ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ ప్రక్రియను పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం ప్రియాంక పరిశీలించారు పాలెం గాయత్రి ఉన్నత పాఠశాల ఆవరణలో 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థినులకు ప్రత్యేక వాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ గర్భాశయ ముఖధార క్యాన్సర్ నివారణకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ ఎంతో రక్షణ ఇస్తుందని అర్హులైన బాలికలందరూ 100% వ్యాక్సిన్ వేయించుకొని సిబ్బందితో సహకరించాలని సూచించారు మహిళల్లో విస్తృతంగా కనిపించే గర్భాశయ క్యాన్సర్ ను అడ్డుకోవడానికి హెచ్పీవీ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమైన మరియు సమర్థవంతమైన మార్గమని తెలిపారు ఈ వ్యాక్సిన్ ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే చాలా దేశాలు చాలా సంవత్సరాల నుండి వినియోగిస్తున్నారని ఇది చాలా సురక్షితమైన ఔషధమని భారతదేశంలో ఇంకా దీని పట్ల విద్యార్థినిలు మరియు వారి తల్లిదండ్రులకు చాలా అపోహలు ఉన్నాయని అర్హులైన ప్రతి విద్యార్థినికి ఇంజక్షన్ వేయించాలని సూచించారు ఇట్టి వ్యాక్సిన్ ప్రైవేట్ లో దాదాపు 6 నుంచి 8000 రూపాయల వరకు ఉంటుందని సూచించారు కాబట్టి విద్యార్థినుల ఆరోగ్యం కొరకు ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు కాబట్టి విద్యార్థులు తప్పనిసరిగా హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు ఇలాంటి కార్యక్రమాలు సంపూర్ణంగా సక్సెస్ కావాలంటే సమాజం భాగస్వామ్యం అవసరమని తెలిపారు ప్రజల ఆరోగ్యం అనేది సమాజంలో అందరి శ్రేయస్సును వ్యాధుల నివారణను మరియు జీవితకాలం పెంపును సూచించే ఒక ముఖ్యమైన రంగం ఇది మంచి పర్యావరణం సరైన పోషకాహారం సమాజంలోని అందరి ఆరోగ్య రక్షణ పై ఆధారపడి ఉంటుందని అన్నారుఈ కార్యక్రమంలో గాయత్రి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీ మరియు సిబ్బంది వైద్య సిబ్బంది ఆరోగ్య విస్తరణ అధికారి బాదం రాజేశ్వర్ )/హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ ఏఎన్ఎంలు డి సరస్వతి పి మల్లికా ఆశా వర్కర్లు విజయనిల షమీం జయమ్మ పార్వతి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోటీ తత్వంతోనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు



విశ్వంభర,సూర్యాపేట: ప్రతి విద్యార్థి జీవితంలో గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు ఇప్పటి నుంచే పునాది వేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట లో జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. తరగతి గది విద్యతో పాటు డిజిటల్ బోధన, స్పోర్ట్స్, డిసిప్లిన్ విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి ఎంతో కీలకమని స్పష్టం చేశారు. పాఠశాలలో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ అభ్యర్థన మేరకు పాఠశాలకు వెంటనే 'ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే 10 కంప్యూటర్లతో కూడిన కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ వసతులను సీఎస్ఆర్ నిధులు లేదా జిల్లా ఫండ్స్ ద్వారా త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. అద్దె భవనంలో ఉన్నప్పటికీ విద్యార్థులకు నీటి వసతి, లైట్లు, ఫ్యాన్లు, బెడ్స్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. విద్యార్థులు తమలో ఉన్న సీనియర్-జూనియర్ హౌసెస్ పోటీల ద్వారా కాంపిటీటివ్ స్పిరిట్, స్పోర్ట్స్ మన్ షిప్ పెంచుకోవాలని సూచించారు. పదో తరగతి తర్వాత ఏ సబ్జెక్ట్ ఇచ్చినా దాన్ని చదివి, నైపుణ్యాలు సాధించే పొటెన్షియల్ మీలో రావాలి. సరైనది ఏది, తప్పు ఏది అని నిర్ణయించుకునే మెచ్యూరిటీని సొంతం చేసుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు కోరిన టేబుల్ టెన్నిస్, ఇతర స్పోర్ట్స్ కిట్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. తన చిన్ననాటి సైనిక్ స్కూల్ జ్ఞాపకాలను కలెక్టర్ విద్యార్థులతో పంచుకున్నారు. "నేను కూడా మీలాగే ఆరో తరగతిలో ఇల్లు వదిలి స్కూల్లో చేరాను. నాతో పాటు చదివిన బ్యాచ్‌మేట్స్‌లో 22 మంది ఈరోజు డిఫెన్స్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లలో ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తున్నారు. ముగ్గురికి శౌర్య చక్ర అవార్డులు కూడా వచ్చాయని తెలిపారు. నవోదయ విద్యార్థులు భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా మాత్రమే కాకుండా దేశాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారని, వారికి జాతీయ స్థాయిలో సిబిఎస్ఈ ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి రావడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. కోదాడ ప్రాంతంలో నవోదయ విద్యాలయం కోసం ఎంపిక చేసిన స్థలంలో భవన నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని కలెక్టర్ తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలతో, అకాడమిక్ బ్లాక్, హాస్టల్, స్పోర్ట్స్ ఏరియా, డైనింగ్ హాల్‌తో కూడిన పూర్తిస్థాయి భవనం ఏడాదిన్నర లోపు అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. తాత్కాలికంగా పాఠశాల రన్ అవుతున్నప్పటికీ, బోధన మరియు అభ్యాసన విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ ఉండకూడదని ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలు శరవేగంగా విస్తరిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం తరగతి గది చదువుకే పరిమితం కాకుండా కరిక్యులర్, కో-కరిక్యులర్ ఆక్టివిటీస్‌తో పాటు నూతన సాంకేతిక అంశాలపై ప్రాథమిక అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి వారి భావి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేకంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.. పాఠశాలను సందర్శించడంతో పాటు కిచెన్ లో విద్యార్థులకు అందుతున్న భోజన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ రోజువారీగా వారికి అందిస్తున్న మెనూపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపల్ ఆదినారాయణ, ఉపాధ్యాయులు రాధాకృష్ణ, గంగాభవాని, జ్ఞానేశ్వరి, రాంబాబు, వైష్ణవి, స్వాతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దాన పక్షోత్సవాలు




విశ్వంభర, ఎర్రగడ్డ:జె ఎం జే కాలేజీ ఆఫ్ నర్సింగ్ కాలేజీ యందు . అవయవ దానం యొక్క ఉపయోగాలు ప్రయోజనాలు గురించి, ఉపన్యాసం నిర్వహించిన (స్పెక్ట్) స్పోక్స్ పర్సన్ భారతి.వీరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జయం జె ఎం జె కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినీ విద్యార్థులు ఈ సమావేశం లో పాల్గొన్నారు. 124 మార్గదర్శకాలు అబోడ కాట్రగడ్డ భారతివారు ప్రజల్లో అవయవ దానం చేయడం వల్ల ఇతరులకు ఎంతో మేలు చేకూరుతుందని ఈ కార్యక్రమంలో స్పెక్ట్ ప్రతినిధులు తెలియజేశారు. పెట్టు ప్రతినిధులు, రామచంద్ర రావు భారతి ఇందిరా రేఖ చంద్రశేఖర్ శంకర్రావు రజని రాణి తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వినతి

విశ్వంభర. నిజాంపేట్:కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గల షాపూర్ నగర్ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి కాలనీ లో నూతనంగా ఒక కమ్యూనిటీ హాల్, రోడ్ ల నిర్మాణం డ్రైనేజీ పనులు సీసీ కెమెరాల వీటిని వెంటనే పూర్తి చేయాగలరని కాలనీ వాసులు వినతి పత్రం సమర్పించారు.